

మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్, పార్టీ అధ్యక్షుడు సంపత్‌రెడ్డి

## ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

చిల్పూరు, నవంబర్ 18 : సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి సూచించారు. మండలంలోని రాజవరంలో బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు ఎండీ యాకూబ్‌పాషా ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ము ఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నవంబర్ 20న స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలోని చాగల్ గ్రామ శివారులోని నిర్వహించే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాగాల వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, చిల్పూరు మండల బీసీసెల్ నాయకుడు రంగు రవి, దేవస్థాన డైరెక్టర్ మల్లయ్య, చిల్పూరు మండల ఎస్సీ నాయకులు గంగారపు రాజు, బేడ బుడిగ జంగాల మండలాధ్యక్షుడు రాజు, కడియం యువసేన సోషల్ మీడియా ఇన్‌చార్జి ఎడ్ల ప్రశాంత్, మాజీ ఉప సర్పంచ్ మహిపాల్, బీఆర్‌ఎస్ నాయకులు రమేశ్, రమేశ్, కర్ణాకర్, సుధాకర్, కిట్టయ్య, ఎండీ అసాద్, దేవదాసు, సారంగసాణి, రమేశ్, శ్రీను, కొమురయ్య, కనకరాజు, యాదగిరి, చేరాలు, బాబు, మొగిలి, కోటేశ్వర్, అశోక్, ప్రమోద్ పాల్గొన్నారు.

### సభకు తరలి రావాలి ..




సమావేశంలో మాట్లాడుతున్న రమేశ్

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 18 : మండలంలోని శివారెడ్డిపల్లి వద్ద సోమవారం నిర్వహించనున్న సీఎం కేసీఆర్ బహిరంగ సభకు మాదిగలు, మాదిగ ఉపకులాలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నియోజకవర్గ ఎస్సీ సెల్ కన్వీనర్ కనకం రమేశ్ కోరారు. శనివారం ఆయన నియోజకవర్గ కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, పార్టీలకు అతీతంగా అందిస్తూ అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి చేస్తున్నారన్నారు. దళితులను లక్షాధికారులను చేయాలనే లక్ష్యంతో ఏ దళితుడు అడగకముందే దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. భవిష్యత్‌లో దళితులు సమాజంలో గుర్తింపు పొందాలన్నారు. సోమవారం నిర్వహించే బహిరంగ సభకు అధిక సంఖ్యలో హాజరై బీఆర్‌ఎస్ వెంటే మేము ఉన్నామంటూ నిరూపించుకోవాల్సినవసరం ఉందన్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి లక్ష మెజార్టీతో గెలిపిస్తామనే సంకేతాలను ఈ సభ ద్వారా కేసీఆర్‌కు తెలిసేలా ప్రతి ఒక్కరూ హాజరుకావాలన్నారు. ఈ సమావేశంలో చాడ కుమార్, గడ్డమీది వెంకటస్వామి, మాజీ జడ్పీటీసీ కే దర్గయ్య, మాజీ ఎంపీటీసీ గుర్రం ఫాతికుమార్, కనకం గణేశ్, సున్నం యాదగిరి, గుర్రపు నర్సింహా, రడపంగి సైదులు, పరశురాములు, జోసఫ్, ప్రభాకర్ పాల్గొన్నారు.

## మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా లవకుమార్

చిల్పూరు, నవంబర్ 18 : చిల్పూరు మండల ఆర్యవైశ్య మహాసభ మండలాధ్యక్షుడిగా వెంకటాద్రిపేటకు చెందిన మంతెన లవకుమార్‌ను నియమించారు. కాగా, జనగామ జిల్లా అధ్యక్షుడు కమల్‌కుమార్ శనివారం ఉత్తర్వులు అందజేశారు. మండల ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శిగా ద్రాక్షపల్లి వరప్రసాద్, మండల ఆర్యవైశ్య మహాసభ కోశాధికారిగా కలూరి ప్రవీణ్, మండల ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షుడిగా ఎం లింగమూర్తిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి కృషి చేస్తూ సంఘం అభివృద్ధిని చేయాలని కోరారు.



మంతెన లవకుమార్



రఘునాథపల్లి : బొట్టు పెట్టి ఓట్లు అభ్యర్థిస్తున్న సునీత



ధర్మసాగర్ : సోమదేవరపల్లెలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

# కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- జోరుగా బీఆర్‌ఎస్ ఇంటింటా ప్రచారం
- పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

రఘునాథపల్లి, నవంబర్ 18 : బీఆర్‌ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడి యం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించాలని మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో శనివారం ఇంటింటా ప్రచారం జోరుగా సాగింది. మండలంలోని నిడిగొండలో బీఆర్‌ఎస్ మహిళా మాజీ అధ్యక్షురాలు మడ్లపల్లి సునీత, ఇబ్రహీంపూర్‌లో సర్పంచ్ దొరగొల్ల అయిల్లమ్మ (యాదగిరి) ఆయా గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, మహిళలు ఇంటింటా తి రుగుతూ బీఆర్‌ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కారుగుర్తుకే ఓటు వేసి శ్రీహరిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతు సంక్షేమ కోసం ఉచితంగా 24 గంటల విద్యుత్, రైతుబంధు, రైతు బీమా, ఆసరా పింఛన్, కల్యాణలక్ష్మి, షాది మూభారక్ లాంటి పథకాలను బీఆర్‌ఎస్ అమలు చేస్తుందన్నారు. ఇది జీర్ణించుకోవలేని కాంగ్రెస్ వ్యవసాయానికి మూడు గంటలు సరిపోతుందని, కేసీఆర్ అనవసరంగా 24 గంటల విద్యుత్‌ను ఇచ్చి రైతులను సోమర్లను తయారు చేస్తున్నారని టీపీసీసీ రేవంత్ రెడ్డి మాట్లా డడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు ప్రతి ఇంటికీ చేరాయని దీనికి కృతజ్ఞతగా అన్ని వర్గాల ప్రజలు కారుగుర్తుకే ఓటు వేసి కడి యం శ్రీహరిని మెజార్టీతో గెలిపించాలని సునీత అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, గ్రామ అధ్యక్షులు, మహిళలు పాల్గొన్నారు.



చిల్పూరు : ప్రచారం చేస్తున్న సర్పంచ్ ప్రణితాప్రదీప్,నాయకులు

### ధర్మసాగర్‌లో..

ధర్మసాగర్ : స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి గెలుపు కోసం శనివారం ధర్మసాగర్, సోమదేవరపల్లి, శాయిపేట, పెద్దపెండ్యాల, కరుణాపురం, తాటికాయాల, మల్లక్‌పల్లె తదితర గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు, మహిళాలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ నెల 30న నిర్వహించనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కడియం శ్రీహరి కారుగుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. బీఆర్‌ఎస్ అధికారంలోనికి వస్తే చేపట్టబోయే అభివృద్ధిని, సంక్షేమ పథకాలపై ఇంటింటా తిరుగుతూ ప్రచారం చేశారు. ప్రచారంలో సర్పంచ్‌లు తోట మంజుల, మామిడి రవీందర్ యాదవ్, అనిల్, ఎంపీటీసీలు లక్క సునీత, బొడ్డు శోభ, జాలిగపు వనమాల, పెసరు రమేశ్, రాజు, మాజీ సర్పంచ్ రజిత, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కడియం శ్రీహరికే సంపూర్ణ మద్దతు..

స్టేషన్ ఘన్‌పూర్: అవినీతి లేకుండా, అభివృద్ధే లక్ష్యంగా పనిచేసే బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరికే తమ సంపూర్ణ మద్దతును తెలుపుతూ తండావాసులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. శనివారం మండలంలోని చంద్రు తండాలో క్లస్టర్ ఇన్‌చార్జి బీ వెంకన్న, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఎం గణేశ్ ఆధ్వర్యంలో పోలింగ్ బూత్ అధ్యక్షుడు బానోత్ గణేశ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. ఈ నెల 20 కేసీఆర్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ నెల 30న నిర్వహించే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ చందర్ రెడ్డి, చంద్రూతండా, విశ్వనాథపురం సర్పంచ్‌లు భూక్యా రాజు, మల్లేశం, ఎంపీటీసీ మాలోత్ లలితా శ్రీను, బీఆర్‌ఎస్ ముఖ్య శ్రేణులు, తండావాసులు పాల్గొన్నారు.



స్టేషన్ ఘన్‌పూర్ : జై బీఆర్‌ఎస్ అంటూ నినాదాలు చేస్తున్న తండావాసులు

### చిల్పూరులో..

చిల్పూరు : మండలంలోని వంగాలపల్లిలో మాజీ సర్పంచ్ భూక్యా సుధాకర్ ఆధ్వర్యంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మెజార్టీతో గెలిపించాలని శనివారం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి బొట్టుపెట్టి ఓట్లు అభ్యర్థించారు. అనంతరం నవంబర్ 20న నిర్వహించే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలిరావాలని బొట్టుపెట్టి కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆరూరి ప్రణీతాప్రదీప్‌కుమార్, ఉప సర్పంచ్ రవి, గ్రామ అధ్యక్షుడు దయాకర్, బీఆర్‌ఎస్ మండల యూత్ ఉపాధ్యక్షుడు రవిచందర్, ఆర్కాల ఎల్లయ్య, గై రాజు, నాగేశ్వరరావు, రాజయ్య, చిట్యాల దావీద్, శివ, మహేశ్, షాన్‌పాషా, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

### కడియం మెజార్టీతో గెలవాలని ప్రత్యేక పూజలు..

జఫర్‌గఢ్ : మండలంలోని తమ్మడపల్లి (జీ)లో స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహ రి భారీ మెజార్టీతో గెలుపొందాలని కోరుతూ సర్పంచ్ అన్నెపు పద్మాఅశోక్ శనివారం హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకుడు ప్రత్యేక పూజలు చేసి కడియం శ్రీహరి గెలుపొందాలని స్వామి వారికి హారతి ఇచ్చారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ మోసపూరిత కాంగ్రెస్, బీజేపీ మతతత్వ పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని, రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తిస్తున్నారని, దానికి అనుగుణంగా కారుగుర్తుకే ఓటు వేసి కడియంను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కడియం గెలుపు కోసం గ్రామంలో ఇంటింటా ప్రచారం చేసి, కారుగుర్తుకు 80 శాతం ఓట్లు వేయించి కడియంను గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జారి రాజు, మాజీ సర్పంచ్ మారపల్లి స్వప్నా ప్రభాకర్, గ్రామ అధ్యక్షుడు మారపల్లి కుమార్, ఉప సర్పంచ్ ఎండీ షరీఫ్, నాయకులు గద్దల కొమురయ్య, సతీశ్, యాకయ్య, హైమావతి పాల్గొన్నారు.



జఫర్‌గఢ్ : ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు


**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s. Shriram Finance Limited Hanamkonda Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Thallapelli Aruna W/o Kanjarla Harish Resident of H.No. 1-24, Uduthagudem (V), Involе (M), Warangal (D) by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 05 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

The A.C. Sheets House property with open place property to an extent of 177.77 sq.yds or 148.63 Sq.mts bearing G.P. H.No. 1-148, situated at Uduthagudem, Nandanam Revenue Village, Inavole mandal, Hanumakonda District and is in the G.P limits of Uduthagudem and within the Registration jurisdiction of District Registrar and joint Sub-Registrar of Warangal fort having boundaries East: Open plots of S. Somarajyam, West: 12’-0 C.C. Road, North: Open plot of Y. Ravi, South: 15-0’ C.C Road.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117